# కెరీర్ విత్ బైపీసీ

**భవిష్యత్‌ని దృష్టిలో ఉంచుకుంటే రాబోయే దశాబ్దంలో లైఫ్ సైన్సెస్ ఆధారిత కోర్సులదే హవా! పెరుగుతున్న జనాభాతో పాటు నానాటికీ అధికమవుతున్న ఆరోగ్య సమస్యలు, అనేక రకాల ఒత్తిళ్లు, వీటిని అధిగమించడానికి డాక్టర్స్, మందుల ఆవశ్యకత ఎంతైనా ఉంది. మెడికల్, డెంటిస్ట్రీ, ఫార్మా, బయోటెక్ రంగాల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి. వీటిలో దేనిలోనైనా గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు.. ఆ తర్వాత పీహెచ్‌డీ చేస్తే వారి కెరీర్ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వికసిస్తుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. డిమాండ్ ఉన్న సబ్జెక్టును పరిశోధనకు ఎంపిక చేసుకోవడంలో మెలకువ ఉండాలి.**

## డాక్టర్ కోర్సులంటే క్రేజ్ ఎందుకు?

"Noblest of all noble professions is medicine and it is an evergreen profession"


''ఆరోగ్యం లేని ఐశ్వర్యం ఎందుకు?''. ప్రాణదాతలు కావాలని ఎవరు అనుకోరు. రిటైర్ మెంట్ లేని వృత్తి.. వైద్యవృత్తి. వైద్య ఆరోగ్య సేవలందించడం ద్వారా కలిగే తృప్తిని ఏ ఇతర వృత్తిలోనూ పొందలేరు. ''రిసెషన్'' లేని వృత్తి.. వైద్యవృత్తి. భారతదేశంలో 100 కోట్లు దాటిన జనాభాకు వైద్య ఆరోగ్య సేవలందించే డాక్టర్లు, నిపుణులైన నర్సులు తగినంతమంది లేరు. రాబోయేకాలంలో ఈ కొరత మరింత తీవ్రమవుతుంది. అమెరికా, ఐరోపాలోని సంపన్న దేశాలలో కూడా డాక్టర్ల కొరత తీవ్రతరం కాబోతుంది. మన దేశంలో శిశు మరణాలు, గర్భస్రావాలు, సెర్వికల్ క్యాన్సర్లు, గాస్ట్రో ఎంటిరైటిస్ వల్ల మరణాలు ఐరోపా దేశాలు, యూఎస్ఏతో పోలిస్తే చాలా ఎక్కువ. హెచ్ఐవీ అధికంగా ఉన్న దేశాల్లో మన దేశమొకటి. ఒక దేశ సర్వతోముఖాభివృద్ధికి సంపద, ఉపాధి వనరులు ఎంత అవసరమో, మెరుగైన వైద్యఆరోగ్య సేవలు కూడా అంతే అవసరం.

## డాక్టర్ కోర్సులు:

వీటిలో అత్యంత ప్రాధాన్యత, క్రేజ్ ఉన్న కోర్స్ ఎంబీబీఎస్. ఇంటర్ బైపీసీ/+2లో ఎంబైపీసీ చదివిన విద్యార్థులు వివిధ ప్రవేశ పరీక్షల ద్వారా.. ఆయా కళాశాలలోకి ప్రవేశార్హత సాధిస్తారు. ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్, జిప్‌మర్, ఎఫ్ఎమ్‌సీ, బీహెచ్‌యూ ప్రవేశ పరీక్షల ద్వారా అందుబాటులోకి వచ్చేవి సుమారు 325 సీట్లు మాత్రమే(అంటే 1.038%). ఇది లెక్కలోకి తీసుకోదగింది కాదు. అయినా ఆ ప్రవేశ పరీక్షలకి క్రేజ్ ఎక్కువ. అంతర్జాతీయస్థాయి మౌలిక వనరులు, బోధనా సిబ్బంది, క్లినికల్ మెటీరియల్, గ్రేడ్-ఎ గ్రంథాలయాలు, తక్కువ ఫీజులు... ఆయా కళాశాలల్లో ఉండడమే ఇందుకు కారణం. పై వాటితో పాటు సీఎమ్‌సీ-మణిపాల్; పీజీఐఎమ్ఈఆర్ -చండీగఢ్ మొదలైన వాటిలో పీజీ, డీఎమ్, డీసీహెచ్ కోర్సులు చేసిన వారికి డిమాండ్‌తో పాటు అధిక వేతనాలు లభిస్తున్నాయి.

## ఎంబీబీఎస్ ప్రవేశ పరీక్షలకు అర్హత:

+2 లేదా ఇంటర్ బైపీసీ ఆప్షనల్స్‌లో 50 శాతానికి తక్కువ కాకుండా ఉండాలి. వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రవేశం తీసుకునే సంవత్సరం డిసెంబర్ 31వ తేదీకి 17 సంవత్సరాలు నిండి ఉండాలి. దీనికి ఏ మినహాయింపు లేదు. ఇది సర్వోన్నత న్యాయస్థానం తీర్పు. ఈ కనీస వయసు నియంత్రణ డాక్టర్ కోర్సులకు మాత్రమే మన దేశంలో ఉంది.




మన దేశంలో ఎంసీఐ గుర్తింపు పొందిన వైద్య కళాశాలలు సుమారు 273. వీటిలో సుమారు 32,000 సీటు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు 36. వీటిలో మొత్తం సీట్లు 4,800. ఎంసెట్ ద్వారా ఈ కళాశాల్లో ప్రవేశం లభిస్తుంది. ప్రైవేట్ కళాశాల్లో 30 శాతం సీట్లను యాజమాన్య కోటాలో భర్తీ చేస్తారు. ఎంసెట్ 75 శాతం + ఇంటర్‌లో గ్రూపులో 25 శాతం వెయిటేజీ ద్వారా వచ్చిన మార్కుల శాతం ఆధారంగా ఎంసెట్ ర్యాంకులు ఇస్తారు. సుమారుగా 78 శాతం ఆపైన వచ్చిన వారందరికీ 1000 లోపు ర్యాంకులు వస్తాయి.

రాష్ట్రంలో సుమారు ఏటా 3200 మంది ఎంబీబీఎస్ పట్టాలు పొందుతుంటే... వీరికి అందుబాటులో ఉన్న పీజీ,సంబంధిత డిప్లొమా కోర్సుల సీట్లు కలిపి 1200 లోపే ఉన్నాయి. దాంతో ఎక్కువమంది పీజీ కోర్సులకు కర్నాటక, తమిళనాడుల్లోని ప్రైవేట్ కళాశాలలు నిర్వహించే ప్రవేశ పరీక్షల ద్వారా లేదా మేనేజ్‌మెంట్ కోటా కింద చేరుతున్నారు. వెసులుబాటు ఉన్నవారు బ్రిటన్, అమెరికా వెళ్తున్నారు.

Inter / +2 with Biology

EAMCET / AIIMS / JIPMER / AFMC, etc... → MBBS ($5\frac{1}{2}$ years)

AIPGEE / COMEDPG / PGET / etc... → MS / MD (3 years)

Entrance AIPGMEE → DM (3 years)

## వేతనాలు

- ఎంబీబీఎస్ డాక్టర్ల నెలసరి వేతనాల స్కేలు రూ.15,000 – 40,000 (నెలసరి బేసిక్ + డీఏ + హెచ్ఆర్ఏ మొదలైనవి)
- స్పెషల్ సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ స్కేల్ ఆఫ్ పే రూ. 26,650 – 46,000 (నెలకు రూ. 50,000 వేతనం పొందుతారు)
- మెడికల్ కాలేజీల్లోని ప్రొఫెసర్ల స్కేల్ ఆఫ్ పే రూ. 37,400 – 67,000 (డీఏ + హెచ్ఆర్ఏ + అకడమిక్ గ్రేడ్ పే) (ప్రైవేట్ ప్రాక్టీస్ ద్వారా సంపాదించేది కలిపితే నెలకు 2 లక్షల వరకు ఉంటుంది).

## ఉన్నత విద్య:

మన దేశంలో ఏటా సుమారు 22,000 మంది ఎంబీబీఎస్ పట్టాలు పొందుతుంటే.. వారికి అందుబాటులో ఉన్న పీజీ+ పీజీ డిప్లొమా కోర్సుల సీట్లు సుమారు 13,000 మాత్రమే. ప్రైవేట్ మేనేజ్‌మెంట్ కోటా సీట్లు తీసేస్తే ఇవి సుమారు 11,000కు వస్తాయి. అంటే.. ప్రతి సంవత్సరం ఎంబీబీఎస్ పట్టాపుచ్చుకున్న వారిలో సగం మందికి మాత్రమే మన దేశంలో పీజీ చేసే అవకాశాలున్నాయి. అందువల్ల మిగతావారిలో వెసులు బాటు గలవారు USMLE రాసి అమెరికా వెళ్తున్నారు. కొం దరు బ్రిటన్ వెళ్తున్నారు. అమెరికాలో రెసిడెం ట్‌షిప్ పొందాలంటే.. USMLE STEP-I & STEP - IIల్లో 90% పైన సాధించాలి.

అమెరికా, ఇంగ్లాండ్, మధ్య ఆసియా దేశాలలో డాక్టర్ల వేతనాలతో సరితూగే ప్రొఫెషన్ మరొకటి లేదు. వారి వేత నాలు మిలియన్స్ ఆఫ్ డాలర్స్‌లో ఉంటాయి. మన దేశంలో కార్పొరేట్ వైద్య, ఆరోగ్య సేవలందించడంలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. మధ్య పశ్చిమ ఆసియా, ఆగ్నేయ ఆసియా, సరిహద్దు దేశాల నుంచి ఎందరో రోగులు హైదరాబాద్‌కు వచ్చి చికిత్సలు చేయించుకుంటూ.. మన కార్పొరేట్ హాస్పిటల్స్ ఆదాయాన్ని పెంచుతున్నారు. ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందిన తరువాత ప్రతి విద్యార్థి లక్ష్యం ఎంఎస్/ఎండీ/డీఎంల మీద ఉండాలి. అమెరికాలో ప్రతి

## పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు

**MBBS** →

- ఎండీ జనరల్ మెడిసిన్
- ఎండీ కార్డియాలజీ
- ఎండీ న్యూక్లియర్ మెడిసిన్
- ఎండీ న్యూరాలజీ
- ఎండీ పీడియాట్రిక్స్
- ఎండీ సైకియాట్రి
- ఎండీ గ్యాస్ట్రో ఎంట్రాలజీ
- ఎండీ జనరల్ సర్జరీ
- ఎండీ ఈఎన్‌టీ
- ఎంఎస్ ఆప్టోమెట్రీ
- ఎంఎస్ నెఫ్రాలజీ
- ఎంఎస్ గైనిక్ / అబ్‌స్టెట్రిక్స్
- ఎంఎస్ సర్జికల్ ఆంకాలజీ
- ఎంఎస్ న్యూరో సర్జరీ
- ఎంఎస్ యూరాలజీ
- ఎంఎస్ ఆండ్రాలజీ
- ఎంఎస్ ఆర్థోపెడిక్స్
- ఎంఎస్ కార్డియోథొరాసిక్ సర్జరీ

**నాన్–క్లినికల్ పీజీ కోర్సులు:** అనాటమీ, ఫిజియాలజీ, పాథాలజీ, మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, ఫోరెన్సిక్ మెడిసిన్,

1000 మందికి ఒక డాక్టర్ ఉంటే.. మన దేశంలో కనీసం 10,000 జనాభాకు ఒక డాక్టర్ కూడా లేరు. కాబట్టి రాబోయే దశాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా వైద్య నిపుణుల డిమాండ్ అధికమవుతుంది. రేడియాలజీ, ఆర్థోపెడిక్స్, సర్జికల్ అంకాలజీ, సర్జికల్‌గా స్ట్రో ఎంటిరాలజీ, కాస్మోటిక్ సర్జరీ, జనరల్ మెడిసిన్ మొదలైన వాటికి డిమాండ్ ఎక్కువగా ఉంది. మన దేశంలో అత్యధిక మెడికల్ కాలేజీలు ఉన్న రాష్ట్రాల్లో కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముందుంటాయి.

## మాస్టర్ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్:

**అర్హత :** ఎంబీబీఎస్, **వ్యవధి :** మూడేళ్లు. ఏఐఐఎంఎస్, జేఐపీఎంఈఆర్, ఎంఏహెచ్ఈ, సీఎంసీ, పీఐఎంఎంఈఆర్, జేఐపీఎంఈఆర్ మొదలైన వాటిలో చదివిన వారికి లక్షల్లో కార్పొరేట్ హాస్పిటల్స్ వేతనాలు ఇస్తున్నాయి.

## బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీఎన్‌వైఎస్:

ఈ కోర్సుల్లో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో దాదాపు 610 సీట్లు ఉన్నాయి. వీటిల్లోనూ ఎంసెట్ ర్యాంకు ద్వారా అడ్మిషన్ కల్పిస్తారు. వీటిలో పీజీ కోర్సులు చేసిన వారికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతుంది. కారణం.. అల్లోపతిలో చికిత్స దొరకని అనేక నాడీ, కండర సంబంధ దీర్ఘవ్యాధులు ఆయుర్వేదిక్, హోమియో వైద్య విధానాల ద్వారా తక్కువ ఖర్చుతో నయమవుతుండడమే. ల్యూకో డర్మ (బొల్లి).. హోమియో, యునాని వైద్య విధానాల్లో సూచించిన నిబంధనలను పాటిస్తూ చికిత్స కొనసాగిస్తే పూర్తిగా వ్యాధి తగ్గిపోయిన కేసులు ఎన్నో ఉన్నాయి. అమెరికా, కెనడాల్లో ఇటీవల ఈ వైద్య విధానాల పట్ల ఆదరణ పెరగడంతో.. అక్కడ ఈ డాక్టర్స్‌కి ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ఎంబీబీఎస్‌తో సమానంగా ఈ డాక్టర్స్‌ను కూడా గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య కేంద్రాల్లో, జిల్లా హాస్పిటల్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం పీహెచ్‌సీల ఆరోగ్యాధికారులుగా ఉద్యోగాలు ఇస్తోంది.

**బీయూఎంఎస్:** 'బీయూఎంసీఈటీ' ద్వారా ఈ కోర్సులో ప్రవేశం కల్పిస్తారు.

## డెంటిస్ట్రీ:

ఎంబీబీఎస్ తరువాత ప్రాధాన్యత ఉన్న వైద్య విద్యాకోర్సులు డెంటల్ సైన్స్ కోర్సులు. మన దేశంలో డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేట్ డెంటల్ కళాశాలలు సుమారు 290. వాటిలో ఉన్న సీట్లు సుమారు 23,690. మన రాష్ట్రంలో ప్రభుత్వ దంత కళాశాలల్లో సుమారు 180, ప్రైవేట్ దంత కళాశాలల్లో సుమారు 1650 సీట్లు ఉన్నాయి.

వివిధ దంత వ్యాధుల నుంచి దంత సంరక్షణ, దంతాల ఎగుడుదిగుళ్ల సర్దుబాటు, కృత్రిమ దంతాలు పెట్టుకోవడం మొదలైన వాటి పట్ల ప్రజల్లో చైతన్య పెరగడంతో బీడీఎస్, వివిధ స్పెషలైజేషన్లతో ఉన్న

ఎండీఎస్ కోర్సుల పట్ల ఆదరణ పెరుగుతోంది. అమెరికా, మధ్యఆసియా, బ్రిటన్‌లో డెంటల్ సర్జన్స్ ఆదాయం ఎండీ, ఎంఎస్‌లతో సరితూగే స్థాయిలో కూడా ఉంది. మన రాష్ట్రంలో కూడా డెంటల్ సర్జన్స్‌లో చాలామంది క్షణం తీరిక లేకుండా ప్రాక్టీస్ చేస్తూ, డెంటల్ కళాశాలల్లో టీచింగ్ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు.

## మెడికల్ పీజీ కోర్సుల ప్రవేశ పరీక్షలు

- సీఓఎంఈడీకే పీజెట్ మెడికల్ ఎగ్జామ్
- జిప్‌మర్ పీజీ మెడికల్ ఎగ్జామ్
- భారతి విద్యాపీఠ్ యూనివర్శిటీ, పుణె ఆల్ ఇండియా పీజీ ఎంట్రన్స్ టెస్ట్
- అమ్రిత విశ్వ విద్యా పీఠం మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్
- కేఎల్ఈ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యు కేషన్ అండ్ రీసెర్చ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఆల్ ఇండియా ఎంట్రన్స్ టెస్ట్
- అన్నామలై యూనివర్శిటీ పీజీ మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామ్
- డి.వై.పాటిల్ కోల్హాపూర్ ఏఐపీజీఎంఈటీ పీజీ కోర్సెస్ – ఎండీ, ఎంఎస్, డిప్లొమా
- ఏఎంయూపీఎండీసీ ఏపీజీఎం సీఈటీ, ఏపీజీడీ సీఈటీ
- బనారస్ హిందూ యూనివర్శిటీ బీహెచ్‌యూ పీజీ మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్
- మణిపాల్ యూనివర్సిటీ ఎండీ, ఎంఎస్, పీజీ డిప్లొమా అండ్ ఎండీఎస్ కోర్సెస్ అడ్మిషన్స్
- డా॥డి.వై.పాటిల్ యూనివర్శిటీ. పుణె ఆల్ ఇండియా పీజీ మెడికల్ ఎంట్రన్స్
- ఏఎఫ్ఎంసీ పుణె పీజీ మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్
- పీజీఐ చండీగఢ్ ఎంట్రన్స్ ఎగ్జామ్
- సీఎంసీ వెల్లూరు పీజీ మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామ్
- ఏఐపీజీఎంఈఈ

| సానుకూల అంశాలు | ప్రతికూల అంశాలు |
| --- | --- |
| ●పనితోపాటు సామాజిక సేవ చేయగలిగే డాక్టర్ వృత్తిలో ప్రవేశించడానికి అవకాశం.<br>●విస్తరిస్తున్న మల్టిస్పెషాలిటీ, సూపర్‌స్పెషాలిటీ హాస్పిటళ్ల సంఖ్యతో విస్తృతమవుతున్న అవకాశాలు. దేశంలో 2020నాటికి ఏడు లక్ష ల డాక్టర్ల అవసరం ఉంటుందని అంచనా.<br>●మంచి హోదా కలిగిన జీవితంతోపాటు ప్రజలకు సేవచేసే అవకాశం.<br>●ఇంటర్మీడియెట్‌లో బైపీసీ పూర్తి చే సిన విద్యార్థులు ఎంబీబీఎస్‌లో సీటు రాకపోతే బీడీఎస్ లేదా బీవీఎస్సీ,ఏజీబీఎస్సీ తద్వారా ఏజీఎమ్మెస్సీ తదితర కోర్సులు చదువొచ్చు. ఈ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులకు కూడా లక్షల్లో వేతనాలు లభిస్తున్నాయి.<br>●ఎమ్మెస్సీ పూర్తిచేసి ప్రొఫెసర్లుగా, అధ్యాపకులుగా స్థిరపడొచ్చు. ప్రస్తుతం బయాలజీ అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. | ●బైపీసీ కోర్సులకు సీట్లు తక్కువగా ఉండడం, ఎంబీబీఎస్ ఆరేళ్లు, ఎండీ మూడేళ్లు, సూపర్ స్పెషాలిటీ మూడేళ్లు పడుతుండడం.<br>●ఇతరకోర్సులతో పోల్చితే సైన్స్ ఆధారిత కోర్సుల్లో స్థిరపడడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఖర్చుకూడా ఎక్కువే.<br>●బైపీసీ పూర్తిచేసిన విద్యార్థులు దీర్ఘకాలం చదువు కొనసాగించాల్సి రావడం ముఖ్యమైన ప్రతికూలాంశం.<br>●తన తోటి ఎంపీసీ విద్యార్థులు నాలుగేళ్లలో ఇంజనీరింగ్ పూర్తిచేసి... సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో చేరుతుంటే... ఒక డాక్టర్ సెటిల్ కావాలంటే సుమారు 15 ఏళ్లు పడుతుంది.<br>●ఉన్నత విద్య విషయంలోనూ ఇతర గ్రూపులతో పోల్చితే బైపీసీ విద్యార్థులకు అవకాశాలు పరిమితం. |